క్లుప్తంగా

కలెక్టర్ ఆకస్మిక పర్యటన



కంకిపాడు: మండలంలోని ఉప్పలూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్ర వారం ఆకస్మికంగా పర్యటించారు. గ్రామం లోని ప్రధాన సెంటరులో రైతులతో ఇష్టాగోష్ఠి మాట్లాడారు. స్థానిక రైతులు మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో యూరియా కొరత తీవ్రంగా ఉందని, యూరియా కొరత లేకుండా చూడాలని కోరారు. పంట పొలాలకు రెండు, మూడు విడతల యూరియా, కాంప్లెక్సు అంది స్తేనే మంచి దిగుబడులు వస్తాయని వివరిం చారు. కలెక్టర్ డీకే బాలాజీ స్పందిస్తూ జిల్లాలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసు కున్నామన్నారు. పంటలకు అవసరమైన యూరియా పంపిణీ జరుగుతుందని, ఆం దోళన చెందొద్దని సూచించారు.

రూ.80 వేలు పలికిన లడ్డూ



గన్నవరం రూరల్: మండలంలోని గ్రామాల్లో గణేశుడి గ్రామోత్సవాలు శుక్రవారం ఘనంగా భక్తులు నిర్వహించారు. వీరపనేనిగూడెం పాల కేంద్రం సెంటర్‌లో జరుగుతున్న గణేశ్ ఉత్స వాల్లో నిర్వహించిన లడ్డూ వేలంలో భక్తులు కొండమణుగుల రాఘవరెడ్డి రూ.80 వేలకు దక్కించుకున్నారు. లడ్డూ వేలం భక్తుల కోలా హలం మధ్య ఉత్సాహంగా కొనసాగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సబ్సిడీపై పశుల దాణా



గన్నవరం రూరల్: సబ్సిడీపై పశుదాణాను రైతులకు అందిస్తున్నట్లు ముస్తాబాద, గొల్లనప ల్లి పశువైద్య చికిత్సా కేంద్రాల డాక్టర్‌లు మేరీ వైడూర్యం, రెడ్డెమ్మ చెప్పారు. శుక్రవారం ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసిన పశుదా ణాను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులకు సేవ చేయటం పరమాత్మునికి సేవ చేయటం వంటిదని చెప్పారు. పశుపోషకులు వారి పశువులకు నాణ్యమైన దాణా అందించాలన్నారు.

దోమల నిర్మూలన మందు పిచికారీ



కంకిపాడు: ఉప్పలూరులో దోమల నిర్మూలన ప్రత్యేక డ్రైవ్ శుక్రవారం చేపట్టారు. పంచాయ తీ, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో దోమల నిర్మూ లన డ్రైవ్ నిర్వహించారు. అబెట్ ద్రావణాన్ని పల్లపు ప్రదేశాలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో పిచికారీ చేశారు సర్పం చ్ లాం సోనియా, కార్యదర్శి బి.వెంకటే శ్వరరావు, మలేరియా సబ్ యూనిట్ అధికారి జి.శ్రీనివాసరావు, లాం సురేష్, ఎంపీహె చ్ఈఓ కృష్ణారావు, హెల్త్ సూపర్‌వైజర్ సుధా కర్, హెల్త్ అసిస్టెంట్లు రాచమళ్ల శ్యాంప్రసాద్, కెనడీ బాబు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనివాసునికి పంచామృత అభిషేకాలు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): శ్రవణా నక్ష త్రాన్ని పురస్కరించుకుని చిట్టినగర్‌లోని శ్రీ పద్మావతి, గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శుక్రవారం తెల్లవారుజాము న సుప్రభాత సేవ, అనంతరం స్వామి వారికి పంచామృత అభిషేకాలు, విశేష అలంకరణ, తులసీదళ అర్చన నిర్వహించారు. ఆలయ అర్చకులు వినుకొండ రత్నమాచార్యుల శిష్య బృందం పూజా కార్యక్రమాలను జరిపించింది. దేవస్థాన కమిటీ కార్యదర్శి మరుపిళ్ల హనుమం తరావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

వంతెనకు రంధ్రం.. జర భద్రం



కృష్ణాజిల్లా ఉయ్యూరు సమీపంలో మద్రివాడ గ్రామంలో వంతెనపై ప్రమాద భరితంగా పెద్ద రంధ్రం పడింది. అందులో చిన్నాపాటి తాటి చెట్టు ముక్కలు వేశారు. రాత్రి సమయంలో ఎవరైనా తెలియక అటు వస్తే ప్రమాదమే సుమా!

– సాక్షి ఫొటో గ్రాఫర్

నిర్లక్ష్యానికి నిదర్శనం

- ఆగిన సిమెంట్ డ్రెయిన్ నిర్మాణ పనులు
- పనులు చేస్తున్న సమయంలోనే కూలిన డ్రెయిన్ గోడలు
- నాలుగు నెలలు గడిచినా పట్టించుకోని అధికారులు
- మొదటికి వచ్చిన డ్రెయినేజీ సమస్య



డ్రెయిన్ గోడలు కూలడంతో చెరువులో కలుస్తున్న మురుగు

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు హిందూ శ్మశానవాటిక వద్ద చేపట్టిన డ్రెయిన్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. నాలుగు నెలల క్రితం ఈ ప్రాంతంలో డ్రెయిన్ నిర్మాణం జరుగుతుండగా డ్రెయిన్ గోడలు కొంత మేర కుప్ప కూలిపోయాయి. దీంతో నిర్మాణ పనులు నిలిపివే శారు. నేటికీ మరమ్మతు పనులు చేపట్టకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. పంచాయతీ నిధులు కోటి రూపాయలతో సిమెంటు డ్రెయినేజీ నిర్మాణానికి నిర్ణయించారు. సుమారు రూ.20 లక్షల వ్యయంతో తొలి విడత నిర్మాణ పనులను గతంలో ప్రారంభించారు. ఈ నిధులతో ఈ శ్మశాన వాటిక నుంచి వాటర్ ట్యాంక్ వరకూ డ్రెయిన్ నిర్మించడానికి పూనుకున్నారు. గ్రామంలోని మురు గునీరు ఈ అండర్ గ్రౌండ్ డ్రెయిన్ ద్వారా కాలు వలో కలిసే విధంగా ప్రణాళిక రూపొందించారు. ఈ పనుల్లో భాగంగా డ్రెయిన్‌కు ఇరువైపులా గోడలు నిర్మించే పనులు ప్రారంభించారు. పనులు జరుగుతుండగానే డ్రెయిన్ గోడలు కూలిపోవడం తో పనులు నిలిపివేశారు.

వరుస కథనాలతో అధికారుల్లో చలనం

గ్రామంలోని రామయ్య చెరువు వద్ద చెత్త డంపింగ్ సమస్య తీవ్రమవుతుందని, డ్రెయిన్ అభివృద్ధి చేయకపోవడంతో మురుగునీరు చెరువులో కలుస్తోం దని, ప్రజల ఇబ్బందులను వివరిస్తూ గతంలో 'సాక్షి' వరుస కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లిం ది. ఓ కార్యక్రమం నిమిత్తం గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఇక్కడి ఇబ్బందులను తెలుసుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీంతో శ్మశానవాటిక వద్ద చెత్త కుప్పలను తొలగించి డ్రెయిన్ నిర్మాణ పను లను కొన్ని నెలల క్రితం ప్రారంభించారు.

పర్యవేక్షణ లేకపోవడమే

పనుల్లో నాణ్యతకు తిలోదకాలివ్వడంతోనే ఈ గోడలు కుప్పకూలిపోయాయని విమర్శలు వ్యక్తం అయ్యాయి. అధికారుల పర్యవేక్షణ లోపం, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే గోడలు కూలాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొదటి దశలోనే డ్రెయిన్ పనులు నిలి చిపోయాయని ఇంకా రెండు దశల్లో సుమారు రూ.80 లక్షల మేర పనులు నిర్వహించాల్సి ఉందని గ్రామస్తులు అంటున్నారు.

విచారణ జరిపించాలి

డ్రెయిన్ నిర్మాణ పనులు జరుగుతుండగానే గోడలు



కూలిన డ్రెయిన్ గోడలు (ఫైల్)

కూలిన ఘటనపై విచారణ జరిపించాలని గ్రామ స్తులు డిమాండ్ చేస్తున్నారు. మళ్లీ పనులు ప్రారం భించి నాణ్యతతో నిర్వహించేలా చూడాలని గ్రామ స్తులు కోరుతున్నారు. డ్రెయిన్ గోడలు కూలడంతో గ్రామంలోని మురుగంతా మరలా చెరువులోకి చేరుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించాలంటున్నారు.

అంచనాలు రూపొందిస్తున్నాం

డ్రెయిన్ గోడలను ఐరన్‌తో బలిష్ఠంగా నిర్మించేందుకు అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తాం. అతి త్వరలో డ్రెయిన్ గోడలు కూలిన చోట మరమ్మతు పనులు నిర్వహిస్తాం. డ్రెయిన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తాం. మిగత రూ.80 లక్షలతో చేపట్టాల్సిన పనులపై కూడా త్వరలో నిర్ణయం తీసుకుంటాం.

– రాచమళ్ల పూర్ణచంద్రరావు, సర్పంచ్

వాటర్ ఫ్లో తగ్గిన తర్వాతే మరమ్మతులు

డ్రెయిన్ నిర్మించిన ప్రాంతంలో వాటర్ ఎగదన్నడంతో గోడలు కూలిపోయాయని భావిస్తున్నాం. ఇప్పటికే రెండు సార్లు మరమ్మతులు చేయించాలని ప్రయత్నించినా వాటర్ ఫ్లో ఎక్కువగా ఉండటం వల్ల సాధ్యపడలేదు. కొత్త కాంట్రాక్టర్ కూడా ఈ డ్రెయిన్ నిర్మించేందుకు పరిశీలిం చారు. ఈ ప్రాంతంలో మట్టిలో బలం లేకపోవడంతో పనులు పక్కాగా నిర్వహించాల్సి ఉంది. వర్షాలు, మురుగు ఫ్లో తగ్గిన తర్వాత వాటర్ ట్యాంక్ వరకు పనులు పూర్తి చేస్తాం.

– శ్వేత, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

నేడు వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉంగుటూరు(గన్నవరం): ఉంగుటూరు మండలం నందమూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శని వారం వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంత రాయం కలుగుతుంది. చికినాల ఫీడర్ లైన్ల మర మ్మతుల నిమిత్తం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు నందమూరు, మానికొండ పరిధిలోని వ్యవ సాయ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయను న్నట్లు గుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు జీబీ.శ్రీ నివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులు సహకరిం చాలని కోరారు.

ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదినం



హనుమాన్‌జంక్షన్‌లో ముస్లింల ర్యాలీ

హనుమాన్‌జంక్షన్ రూరల్: ఈద్ మిలాదున్ నబీ పర్వదిన వేడుకలను ముస్లింలు హనుమాన్‌జం క్షన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏలూరురోడ్డులోని మసీద్‌లో మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. మతగురువులు ఖురాన్‌ను ఉపదేశించిచారు. అనంతరం అధిక సంఖ్యలో ముస్లింలు హనుమాన్‌జంక్షన్ పుర వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ద్విచక్రవాహనాలపై ప్రదర్శ రన చేశారు.

గురువులే సమాజానికి మార్గదర్శకులు

గురుపూజోత్సవంలో వక్తలు



పోరంకిలో ఉపాధ్యాయ దినోత్సవం



వణుకూరు అంగన్‌వాడీలో ఉపాధ్యాయ దినోత్సవంలో చిన్నారులు

పెనమలూరు: ఉపాధ్యాయులు సమాజానికి మార్గ దర్శకులని ప్రొఫెసర్ కొడాలి రామశేషాద్రిరావు అన్నారు. ఉపాధ్యా దినోత్సవం సందర్భంగా శుక్ర వారం పోరంకి విజ్ఞాన భారత్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ప్రిన్సిపాల్ కె.లక్ష్మీదేవి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు. పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. వణుకూరు, గం గూరు, గోసాల అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్ర వారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా చేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి చిన్నా రులు పూలమాల వేశారు. ఈ సందర్భంగా చిన్నా రులకు పెన్సిల్స్, పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త కాశేశ్వరిదేవి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఆదర్శనీయం

గన్నవరం: మండలంలోని దావాజిగూడెంలో స్పం దన మానసిక వికాస కేంద్రంలో శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో ఉపా ధ్యాయ దినోత్సవం నిర్వహించారు. విశ్రాంత ఉపా ధ్యాయుడు మండవ గౌరిప్రసాద్, దండమూడి రాధాకృష్ణ, వికాస కేంద్రం కార్యదర్శి సంకాబత్తుల రజిత, ఉపాధ్యాయులు జీ సుభాషిని ప్రియ, డి. విజయలక్ష్మిలను సత్కరించారు. అనంతరం లయ న్స్‌క్లబ్ జిల్లా అదనపు కార్యదర్శి ఎంఎల్ఎస్ఆర్‌కే. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు దండమూడి శ్రీనివాస రావు, కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాస్, కోశాధికారి చెరుకూరి షీలా, సభ్యులు కారంపూడి సాంబశి వరావు, ఎంజీ.ప్రసాద్, ఎం.సురేష్, ఏ. దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ మెంటార్ టీచర్ అవార్డు

నున్న(విజయవాడరూరల్): నున్న వికాస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ప్రొఫెసర్ డాక్టర్ చల్లా కిషో ర్‌రెడ్డి విద్యార్థుల విజయానికి 14 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలకు గాను ఎస్ఐటీఐ అయోగ, కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కంపెటెన్సీస్ (సీఎస్‌సీ ఇండియా) సంయుక్తంగా ప్రదానం చేసిన జాతీయ ఉత్తమ మెంటార్ టీచర్ అవార్డును అందుకు న్నారని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ కార్య దర్శి ఎన్.సత్యనారాయణరెడ్డి తెలియజేశారు. బెస్ట్ మెంటార్ ఫర్ స్టూడెంట్స్ సక్సెస్ కేటగిరి లో మొత్తం 206 అభ్యర్థనలు రాగా, ఈ కేటగిరీలో కిషోర్ రెడ్డి అవార్డుకు ఎంపిక అయ్యారు.

ఘనంగా గురుపూజోత్సవం

హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక ఏలూ రురోడ్డులోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. తొలుత సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్రపటానికి మానవత రాష్ట్ర కన్వీనర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఇటీవలే రిటైర్ అయిన జ్యోతి హైస్కూల్ పీడీ సరితకుమారిని సత్కరించారు. విశ్వకవి హైస్కూల్ రజతోత్సవాలను పురస్కరిం చుకుని పాఠశాలలో పనిచేసిన పూర్వ ఉపాధ్యాయు లను సన్మానించారు. ఎంఈవో శ్రీరామ్ బాలాసిం గ్, పుర ప్రముఖులు డాక్టర్ దుట్టా రామచం ద్రరావు, చలమలశెట్టి రమేష్‌బాబు, వీరమాచినేని సత్యప్రసాద్ హాజరయ్యారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ హనుమాన్‌జంక్షన్ ఆధ్వర్యంలో 9 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు, మెడివ్యాలీ హాస్పటల్స్ ఎండీ పంచకర్ల రమేష్ చక్రవర్తి, సీనియర్ సభ్యులు మేడికొండ బుచ్చిబాపయ్య, నందిగం స్వామి, నందూరు సత్య వెంకటేశ్వర శర్మ పాల్గొన్నారు. వీరవల్లిలోని వాణి విద్యానికేతన్ పాఠశాలలో సీనియర్ ఉపాధ్యా యులను సత్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.

పెనమలూరు: కానూరు సిద్ధార్థ డీమ్డ్ టుబీ యూనివర్సిటీలో శుక్రవారం ఉపాధ్యాయ దినో త్సవం ఘనంగా చేశారు. అక్షరదాన్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఎంఎస్ఆర్.మూర్తి యాజమాన్యం సన్మానించింది. అధ్యాపకులకు ఆటల పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహు మతులు అందజేశారు. ఉపకులపతి ప్రొఫెసర్ పి.వెంకటేశ్వరరావు, ప్రో ఉపకులపతి డాక్టర్ ఏవీ. రత్నప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.రవిచంద్, డైరెక్టర్ బి.పాండురంగారావు పాల్గొన్నారు.

వ్యాపార రంగంలో మార్పులు అధ్యయనం చేయాలి

పెనమలూరు: వ్యాపార రంగంలో వస్తున్న మార్పు లను అధ్యయనం చేయాలని కన్జ్యూమర్ అడ్వకసీ గ్రూప్ ప్రతినిధి డాక్టర్ పీవీఎస్.మూర్తి అన్నారు. పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం ఎం బీఏ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలో వస్తున్న మార్పుల కారణం గా వ్యాపార రంగం ప్రభావితం అవుతోందన్నారు. సుంకాలు, పన్నుల ప్రభావంతో ఆర్థిక వ్యవస్థ మారు తోందన్నారు. ప్రతి విషయాన్ని విద్యార్థులు అవగా హన చేసుకోవాలని సూచించారు. వ్యాపార రంగంలో వస్తున్న మార్పులపై విద్యార్థులు అధ్యయనం చేసి మందస్తు ప్రణాళికలపై దృష్టి పెట్టాలని సూచించారు.



కానూరులో జరిగిన సదస్సులో పాల్గొన్న మూర్తి, తదితరులు

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొండపల్లి శివాజీ బాబు, ఎంబీఏ విభాగాధిపతి పోలవరపు ఆదిలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

పెనమలూరు: గంగూరు గ్రామంలో వివిధ కారణా లతో ఇబ్బందులు పడుతున్న వైఎస్సార్ సీపీ కార్యక ర్తల కుటుంబాలను పెనమలూరు నియోజకవర్గ వైఎ స్సార్ ఇన్‌చార్జి దేవభక్తుని చక్రవర్తి ఇటీవల పరామ ర్శించారు. ఆయా కుటుంబాలకు ఆయన ఆర్థిక సాయం ప్రకటించగా గ్రామంలో శుక్రవారం పార్టీ నేతలు ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెం దిన కలపాల నిక్సన్ కుమారుడు అనారోగ్యంతో ఉం డగా ఆయనకు రూ.10 వేలు, మొహమ్మద్ సర్దార్ అనారోగ్యంతో ఉండగా ఆయనకు రూ.5 వేలు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పైడిమొక్కల కుసుమకుమారి అగ్ని ప్రమాదానికి గురవ్వటంతో వైద్య ఖర్చులకు రూ.5 వేల చొప్పున అందజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన జన్ను రమేష్‌కు రూ.5 వేలు, ఇటీవల మరణించిన తాడంకి మరియమ్మ కుటుంబ సభ్యు లకు రూ.5 వేలు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన మద్దాలి రాజేష్‌కు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి వెం కటేశ్వరరావు, మాజీ సర్పంచి నందేటి దేవమణి, పార్టీ నేతలు అబ్దుల్ గని, చిట్టూరి సుబ్బారావు, అబ్దుల్ రహీం, ఇస్మాయిల్ షరీఫ్, మొహిద్దీన్, కలపాల నిక్స న్, అబ్దుల్ సలీం, పి.బాబూరావు, పి.రాజేష్, ముస్తాక్, ఖలీల్, జోసెఫ్ పలువురు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు సాయం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



కానూరు సనత్‌నగర్‌లో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం. (ఇన్‌సెట్‌లో) స్తంభం కింద భాగం

పెనమలూరు: కానూరు సనత్‌నగర్ ప్రధాన రహదారిలో ఒక విద్యుత్ స్తంభం ప్రమాదంగా ఉన్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టిం చుకోవటం లేదు. కానూరు ప్రధాన రహదారి ఎస్‌బీఐ ఏటీఎం ఎదురుగా రోడ్డు పక్కన ఇనుప విద్యుత్ స్తంభం ఉంది. ఈ స్తంభాన్ని గతంలో వాహనం ఢీ కొట్టడంతో ఒక వైపు ఒరిగిపోయి వేలాడుతోంది. స్తంభం అడుగు భాగం తుప్పుపట్టి ఊడిపోయిం ది. విద్యుత్ తీగల ఆధారంగానే స్తంభం నిలబడి ఉంది. ఇనుప స్తంభం కావటం, విద్యుత్ తీగలు వేలాడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెం దుతున్నారు. వేలాడుతున్న స్తంభం విరిగి పడితే రోడ్డు పై ప్రయాణించేవారికీ ఇబ్బందులు తప్పవు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే స్తంభం మార్చాలని కోరుతున్నారు.

వైభవంగా గణనాథుడి ఊరేగింపు

ఉయ్యూరు: ఉయ్యూరులో గణనాథుడి ఊరేగింపు శుక్రవారం వైభవంగా సాగింది. చింతలతోటలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడికి తొమ్మిదిరోజుల పాటు విశేష పూజా కార్యక్రమాలు జరిపించారు. ఉత్సవాలు పూర్తి కావటంతో ముగింపు వేడుకల సందర్భంగా నిమజ్జనోత్సవానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ హాజరై ప్రత్యేక పూజలు జరిపించారు. చింతలతోట ఫ్రెండ్స్ సర్కిల్ మేళతాళాలు, డప్పు వాయిద్యా లతో పట్టణ వీధుల్లో కోలాహలంగా గణనాథుడిని ఊరేగించి నిమజ్జనం పూర్తి చేశారు. జైబోలో గణేష్ మహరాజ్ అంటూ భక్తిపారవశ్యం చెందారు. ఊరే గింపులో మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జంపాన పూలా, ప్రముఖ వైద్యులు జంపాన జై ప్రసాద్ పాల్గొన్నారు.

81 కిలోల లడ్డూ రూ.86 వేలు

లడ్డూ వేలం ఉత్సాహంగా సాగింది. గణనాథుడి వద్ద పూజలందుకున్న లడ్డూను దక్కించుకునేం దుకు భక్తులు పోటీపడ్డారు. కమిటీ 81 కిలోల లడ్డూకు నిర్వహించిన వేలంలో రూ.86 వేలకు జం పాన జంగమయ్య దక్కించుకున్నారు. 10 కిలోల లడ్డూను రూ.19 వేలకు రాజులపాటి ఫణి అండ్ బ్రదర్స్ సొంతం చేసుకున్నారు.

కానూరు రామాలయం వద్ద అన్నదానం

పెనమలూరు: కానూరు సనత్‌నగర్‌రామాలయం వద్ద శుక్రవారం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. రామాలయం సెంట ర్‌లో వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేసి ఉత్స వాలు చేస్తున్నారు. పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ దేవభక్తుని చక్రవర్తి స్వామివారికి దర్శించుకొని పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తును అన్నం వడ్డిం చారు. పార్టీ జిల్లా నేతలు సైకం చినబాబు, వల్ల భనేని మణికంఠ, పలువురు పాల్గొన్నారు.



కానూరులో భక్తులకు అన్నం వడ్డిస్తున్న దేవభక్తుని చక్రవర్తి



గణనాథుడికి పూజలు చేస్తున్న ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్



కోలవెన్నులో గణనాథుడి ఊరేగింపు



పెనమలూరులో సరస్వతీ పూజలో చిన్నారులు

కంకిపాడు: గణేష్ నవరాత్రులు వైభవంగా కొనసా గాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కోలవెన్ను గ్రామంలో గణనాథుడి ఊరేగింపు కనులపం డువగా సాగింది. మాజీ సర్పంచ్ తుమ్మల చంద్రశే ఖర్ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించి ఉత్స వాలను ప్రారంభించారు. కంకిపాడు పట్టణంలోని లాకు రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయక మం డపం వద్ద భక్తులకు అన్నప్రసాద పంపిణీ కార్య క్రమం నిర్వహించారు.

శ్రీ సరస్వతీ పూజలో 300 మంది చిన్నారులు

పెనమలూరు: స్థానిక పల్లిపేటలో ఫ్రెండ్స్ అండ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి వినా యకుడి విగ్రహం వద్ద దాదాపు 300 మంది చిన్నా రులు శ్రీసరస్వతీ పూజ చేశారు. చిన్నారులకు నిర్వ హకులు పూజా సామగ్రి అందజేయగా పూజారులు చిన్నారులతో సరస్వతీ పూజ చేయించారు.

7న స్వయంవర పార్వతీ హోమం

కంకిపాడు: ఈడుపుగల్లులో వేంచేసిన పార్వతీ సమేత కామేశ్వర స్వామి దేవస్థానం (శివాలయం)లో ఈనెల 7న స్వయంవర పార్వతీ హోమం నిర్వహించనున్నట్లు భక్త బృందం తెలిపింది. ఈ మేరకు ఆలయ ప్రాంగణలో బ్రోచర్‌ను శుక్ర వారం ఆవిష్కరించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని భక్తులు విజయవం తం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తబృందం, అర్చకస్వా ములు పాల్గొన్నారు.



ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

పెనమలూరు: తాడిగడప గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నూతన కమిటీ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిం ది. కమిటీ చైర్మన్‌గా కల్యా ణపు సుబ్బారావు, సభ్యు లుగా ఎం.సూర్యప్రకాశ రావు, కొలుసు వీరయ్య, జి.ధనుషవర్షిని, చాగంటి పాటి లావణ్య, లింగాల నాగలక్ష్మి, పి.అమర బాబు, పి.తిరుపతమ్మ, ఎన్.సత్యవతి ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.